క్లుప్తంగా

వైభవంగా కూడారై మహోత్సవం



వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కూడారై మహోత్సవం

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక జువ్వల పాలెం రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని గురువారం స్వామి వారికి కూడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కూడారై ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి రుద్రరాజు గంగా శ్రీదేవి, ధార్మిక పరిషత్ సభ్యులు మంతెన రామ్‌కుమార్ రాజు పాల్గొన్నారు.

వంశీ నాగరాజుకు యంగ్ రీసెర్చ్ అవార్డు



నాగరాజును అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.వంశీనాగరాజుకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన స్టెమ్ సంస్థ యంగ్ రీసెర్చ్ అవార్డును ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. గురువారం కళాశాలలో వంశీనాగరాజును అభినందించారు. హిమాచల్‌ప్రదేశ్ విశ్వవిద్యాలయంతో కలిసి స్టెమ్ సంస్థ ప్రతి ఏటా యువ పరిశోధకులతో ఒకరిని ఎంపిక చేస్తారని ఈ ఏడాది వార్డు తమ కళాశాలప్రొఫెసర్‌కు దక్కడం అభినందనీయమన్నారు. వంశీనాగరాజు గతంలో యంగ్ జియోటెక్నికల్ అవార్డు పొందారని గుర్తుచేశారు.

విజేతలకు బహుమతుల అందజేత



మాదివాడలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆకివీడు : స్థానిక మాదివాడ గంగానమ్మ గుడి వద్ద గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి బహుమతిగా దానేశ్వరికి గ్యాస్ పొయ్యి, రెండవ బహుమతిగా సుభద్రా శ్రీలతకు సింగిల్ గ్యాస్ పొయ్యి, మూడవ బహుమతిగా దొడ్డా నాగినిజ కిచెన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్‌బ్యాంక్ త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, దేవస్థానం చైర్మన్ మోటుపల్లి రాజు, కార్యక్రమ దాత మోటుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ చైర్మన్‌కు సత్కారం



వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట రామరాజును సత్కరిస్తున్న దృశ్యం

పాలకోడేరు : గరగపర్రులో గురువారం సాయంత్రం వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజుకు పౌర సన్మానాన్ని నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య, వైద్యం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు వసుధ ఫౌండేషన్ పేరు మీద వెంకటరామరాజు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ గ్రామస్తులు ఈ పౌర సన్మానాన్ని నిర్వహించినట్లు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్ రాజు తెలిపారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజుని, కార్యదర్శి మంతెన కృష్ణంరాజులను గ్రామస్తులు పూలమాలలతో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి కానూరి రాజేష్, వీఆర్‌ఓ స్వామి నాయుడు, నాయకులు బలరామరాజు, సాల్మన్ రాజు, వత్సవాయి రామరాజు, చింతలపాటి సూర్యనారాయణ రాజు, పెనుమత్స రామలింగ రాజు, పెద్దిరాజు, పాలా రాధాకృష్ణ పాల్గొన్నారు.

పేకాడుతున్న ఇద్దరి అరెస్ట్

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రులో గురువారం పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై కె శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.1810 నగదు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

ఎమ్మెల్యే శ్రీనివాస్



భీమవరంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్



వీరవాసరంలో కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం వివేకానంద 161వ జయంతి సందర్భంగా పట్టణంలోని మూడో వార్డులో వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల సంప్రదాయాలను, ధాతృత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడని కొనియాడారు. ప్రతి విద్యార్థి వివేకానంద చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా వివేకానంద చికాగోలో జరిగిన సర్వ మత సమ్మేళనంలో పాల్గొని దేశ ప్రజల ప్రాముఖ్యతను, గొప్పతనాన్ని వివరించారని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మావుళ్లమ్మ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పేరిచర్ల సత్యనారాయణ రాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, తోట భోగయ్య, కోడె యుగంధర్, మాదిరెడ్డి శ్రీనివాస్, కోమటి రాంబాబు, బొమ్మదేవర శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం

వీరవాసరం: స్థానిక శ్రీ సీతారామస్వామివార్ల దేవస్థాన ప్రాంగణంలో దాత సౌభాగ్యవతి సహకారంతో సుమారు రూ.40 లక్షలతో ప్రారంభించిన కల్యాణ మండపాన్ని గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండడం ఎంతో మంచి విషయమన్నారు. ప్రజలందరకీ ఉపయోగపడేలా ఆలయంలో కల్యాణ మండపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ముందుగా శ్రీ సీతారామస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాత రాళ్లపల్లి సౌభాగ్యవతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం, గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, పాలా నాగరాజు, నూకల కనకారావు, బోను జోత్స్నదేవి, కందుల సురేష్, పోలిశెట్టి సత్యనారాయణ, పేరిచర్ల విజయనర్సింహరాజు, తిరుమాని ఏడుకొండలు, కోటిపల్లి బాబ, బాజింకి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు గోదాదేవి కల్యాణం



దుంపగడపలోని వరదరాజస్వామి ఆలయంలోని ఉత్సవ విగ్రహాలు

ఆకివీడు : ధనుర్మాసం సందర్భంగా శనివారం వైష్ణవాలయాల్లో గోదారంగనాథ స్వామి కల్యాణోత్సవాలు వైభవోపేతంగా జరుగనున్నాయి. దుంపగడపలోని వరద రాజస్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ రామిశెట్టి సూరిబాబు గురువారం చెప్పారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలోనూ, చినకాపవరంలోని అలివేల్‌మంగ, బీబీ నాంచారీ సహిత బుచ్చి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాథ కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బుచ్చి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతీ రోజూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తటవర్తి భారతీ ఆండాళ్ వారిచే తిరుప్పావై ప్రవచనాలు చెబుతున్నారు. భారతి ఆధ్వర్యంలో మహిళలు నిత్యం స్వామికి పంచ హారతులందిస్తున్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



విశ్వకవి స్కూల్లో సంక్రాంతి సంబరాల్లో రంగవల్లులు వేస్తున్న విద్యార్థులు



మెంటేవారితోటలో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని విశ్వకవి రెసిడెన్సియల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో రంగవల్లులతో తీర్చిదిద్దారు. భోగి మంటల వేసి, గంగిరెద్దుల విన్యాసాలు, విద్యార్థుల డ్యాన్సులతో ఆనందంగా గడిపారు. అనంతరం జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 7వ తరగతి విద్యార్థి ఎం.సుహాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు పొట్లూరి రఘుబాబు, కృష్ణపార్థు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు అభినందనీయం

వీరవాసరం: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని వైసీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం తెలిపారు. కొణితివాడలో నాగరాజు వెంకట శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సంక్రాంతి ముందే వచ్చినట్లుగా గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొదటి బహుమతిగా రూ.12 వేలు, రెండో బహుమతిగా రూ.6 వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, కోటిపల్లి బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, పోలిశెట్టి సత్యనారాయణ, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, చికిలే మంగతాయారు, నాగరాజు పద్మకళ, కోడే వరలక్ష్మి, కోడే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపురసుందరీ దేవి ఆలయంలో

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక మెంటే వారి తోటలోని బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలతో గంగిరెద్దుల విన్యాసాలు, కొలటలు, హరిదాసులు, బొమ్మల కొలువు, గొబ్బిళ్ల, ముత్యాల ముగ్గులతో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. మద్దాల సత్యనారయణ, లక్ష్మి బ్రహ్మాజీ దంపతులతో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 25 చీరలతో ప్రత్యేకంగా అలంకరించారు.

నేడు దుంపగడప ఏకేపీఎస్ ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవం

ఆకివీడు : ఆంధ్ర కేసరి ప్రకాశం శత జయంతి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం కళాశాల ఆవరణలో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కళాశాలను ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకకు పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. ఒకే వేదికపై ఆరు సంబరాలు(ఉత్సవాలు) నిర్వహించనున్నారు. స్వర్ణోత్సవ వేడుకలతో పాటు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి, కళాశాలను స్థాపించిన చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు శత జయంతి, 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు, కళాశాల అభివృద్ధి కమిటీ సిల్వర్ జుబ్లీ వేడుకలు, స్పోర్ట్సు సెంటర్ ప్రథమ వార్షికోత్సవాలను ఈ సందర్భంగా నిర్వహించనున్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ నంబూరి వెంకట్రామరాజు(తాడినాడ బాబు) ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

సందేశాత్మకంగా నాటిక పోటీలు



కొత్త తరం కొడుకులు నాటికలోని సన్నివేశాలు

వీరవాసరం: రాయకుదురులో శ్రీకృష్ణదేవరాయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో కొండమంచిలి మందులు కళా ప్రాంగణంలో గోగేటి పాపారావు కళావేదికపై నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక పోటీలు సందేశాత్మకంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రదర్శించిన కొత్త తరం కొడుకులు నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ నాటికకు మూలకథ రామకృష్ణారావు అందించగా సీహెచ్.వెంకట్రావు దర్శకత్వం వహించారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

నరసాపురం రూరల్: సాంప్రదాయం పేరుతో సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందేలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలతో చెడు వ్యసనాలకు బానిస కావద్దని నరసాపురం తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్ అన్నారు. గురువారం ఆయన చిట్టవరం సచివాలయ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫాజిల్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికే రూరల్, అర్బన్ పరిధిలో ఎక్కడైనా కోడి పందేల నిర్వహణ కోసం బరులు ఏర్పాటు చేసినా, ఆడినా సమాచారం అందించాలని, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలకు సూచించారు.

ప్రభుత్వ భూమిలో గేటు ఏర్పాటుతో వివాదం



వేంపాడులో ప్రభుత్వ పోరంబోకు భూమిలో ఏర్పాటు చేసిన గేటు తొలగించాలంటున్న స్థానికులు

కాళ్ల : వేంపాడు గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గేటు ఏర్పాటు వివాదానికి దారి తీసింది. ప్రభుత్వ పోరంబోకు భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా గేటు ఏర్పాటును స్థానికుల ఫిర్యాదుతో గురువారం అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే కాళ్ల మండలం వేంపాడు గ్రామంలో 26, 27, 28 సర్వే నంబర్లు పుంత రహదారి ఉంది. దిగువున వ్యవసాయ భూములు ఉన్నాయి. స్థానిక రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవడంతో పాటు దారి ప్రారంభంలో గేటు ఏర్పాటు చేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. మందుబాబులు పొలాల గట్లపై మద్యాన్ని సేవించి సీసాలను పొలాల్లో పడేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దీనిని కట్టడి చేసేందుకే గేటును ఏర్పాటు చేస్తున్నామని స్థానిక రైతులు తెలిపారు. అయితే సంబంధిత సర్వేనెంబర్ దిగువ భాగంలో సర్వే నెంబరు 11/2, 12 లో ఎకరం భూమి జగనన్న ఇళ్ల స్థలాలకు కేటాయించారని, ఆ భూమి వివాదం కోర్టులో ఉన్నప్పటికీ ఆ భూమికి వెళ్లే మార్గం లేకుండా, పంచాయితీ తీర్మానం లేకుండా ప్రభుత్వ భూమిలో గేటు ఎలా నిర్మిస్తారని మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు ప్రశ్నించారు. వెంటనే గేటు తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇన్‌చార్జి వీఆర్‌ఓ కుమార్‌ను వివరణ కోరగా ఎటువంటి అనుమతులు లేకుండా గేటు నిర్మిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు పనులు అడ్డుకున్నట్లు చెప్పారు.

ఫిబ్రవరి 11న లోక్‌అదాలత్



భీమవరం కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సోని

సాక్షి, భీమవరం: కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని భీమవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.సోని అన్నారు. గురువారం కోర్టు హాల్లో భీమవరం రూరల్, ఆకివీడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు మాత్రమే కాకుండా క్రైమ్ స్టేజ్‌లో కూడా రాజీ చేయదగిన కేసులను గుర్తించి నోటీసులిచ్చి ఇరువర్గాల కక్షిదారులకు సమన్యాయం జరిగే విధంగా పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులకు తెలిసే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సమావేశంలో భీమవరం రూరల్ సీఐ ప్రసాద్, ఆకివీడు రూరల్ సీఐ ఎంజీ రామకృష్ణ, ఏపీపీ రామతులసి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం



కాళింగగూడెంలో సీసీ రోడ్లను ప్రారంభించిన జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు

ఆకివీడు : పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. కాళింగగూడెంలో జెడ్పీ నిధులతో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో సుమారు రూ.1.10 కోట్ల విలువైన సీసీ రోడ్లు జెడ్పీ నిధులతో వేశామని చెప్పారు. అనంతరం కాళింగగూడెంలో ఎన్టీఆర్ సుజల, వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురవడంతో సర్పంచ్ గురువెల్లి అన్నపూర్ణా రఘుప్రసాద్ ప్లాంట్‌ను అభివృద్ధి పరిచారు. ఈ ప్లాంట్‌ను జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు ప్రారంభించారు. ప్రజలకు రక్షిత నీటిని అందించేందుకు సర్పంచ్ చేసిన కృషిని అభినందించారు. ప్లాంట్ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ తంగి పుష్కరరావు, ఎంపీటీసీ బొడ్డుపల్లి రోహిణి, ఉపసర్పంచ్ దుంపల రవికుమార్, హనుమంతు మధు, సనపల నాగరాజు, ఇందుకూరి నారాయణరాజు, కూన పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అండలూరులో డ్రోన్ సర్వే



అండలూరులో డ్రోన్ సర్వే ప్రారంభిస్తున్న దృశ్యం

వీరవాసరం: జగనన్న భూ హక్కు రక్షణ పథకంలో భాగంగా అండలూరు గ్రామంలో డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దాసిరాజు మాట్లాడుతూ భూముల రీ సర్వేకు రైతులంతా సహకరించాలని కోరారు. సరిహద్దుదారులంతా కచ్చితంగా సర్వే జరిగే పొలాలు భూముల్లో ఉంటే మంచిదని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపీటీసీ సభ్యుడు బొల్లెంపల్లి శ్రీనివాసచౌదరి పాల్గొన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

మొగల్తూరు: జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముత్యాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మొత్తం 12 జట్లు పాల్గొనగా రెండోరోజు గురువారం ఆరు జట్ల మధ్య పోటీలు జరిగాయని పోటీల నిర్వాహకులు రాష్ట్ర వన్నె కుల కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లాటి రామారావు, కర్రి వీరాస్వామి, రేవు రాంబాబు, దొంగ యుగంధర్, సాదనాల రాము, దొంగ కృష్ణ, బర్రి సామోరు, తిరుమాని పెద్దిరాజు, మైలా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శృంగవృక్షంలో 1977 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన దృశ్యం



వీరవాసరం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శృంగవృక్షం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కలిసిన 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

వీరవాసరం: స్థానిక డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. కళాశాలలో చదువుకున్న 1995–98 డిగ్రీ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అప్పటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. తమ కళాశాలలో జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వర్ధినీడి సత్యనారాయణమూర్తి (బాబ్జి), మాజీ ప్రిన్సిపాల్ కె.ప్రకాశరావు, అధ్యాపకులు జి.రాంబాబు, విష్ణుమూర్తి, గోపాలకృష్ణ, సత్యనారాయణ, గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

శృంగవృక్షంలో...

పాలకోడేరు : శృంగవృక్షం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1993–94 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 29 సంవత్సరాల తర్వాత కలిసిన వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లం వీర వెంకట సత్యనారాయణ, (కొండబాబు), కాటం శ్రీను, గునుపుడి బాలాజీ, మేడిది గణపతి, రేలంగి శ్రీనివాస్, గోపే సునీల్, శివకవి యేసు రాజు, చెన్నూ నాగ చంద్ర మోహన్, చిదగం విఘ్నేష్, బందేల మాణిక్యాలరావు, గెడ్డాడ వేణు, మల్లుల లక్ష్మినారాయణ, నాగ మణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

1977 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

పాలకోడేరు : శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఏటా ఇలాగే కలుసుకోవాలని, విద్యా బుద్ధులు నేర్పిన గురువుల చిరునామాలు సేకరించి మరలా జరుపుకునే సమావేశంలో వారిని ఆహ్వానించాలని తీర్మానించారు. ఈ సమ్మేళనంలో అమెరికా నుంచి సానా వెంకట్, విజయవాడ నుంచి కె.శ్రీనివాసన్, నిడదవోలు నుంచి రావి ధనంజయ, కాకినాడ నుంచి సాగి కృష్ణవేణి, జద్దు లక్ష్మి నర్సమ్మ, వర్ధినీడి కనకదుర్గ, కంబాల కాశీ, కూర్మాల మురళి, ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ వత్సవాయి రామరాజు, నవరం ప్రభాకర్, సోము రామకృష్ణ, పేరిచర్ల కనకరాజు, పీవీ రామరాజు, చెన్ను సత్యనారాయణ, సాయిబాబా, వీరవల్లి సత్యనారాయణ, రామారావు, అరేపల్లి నాగేశ్వరరావు, వెలిగట్ల వెంకటరత్నం, రాజా గిరిధర్, పీజే రాజశేఖర్‌బాబు, ఎస్ఎల్ సూర్యనారాయణ, కాకులపాటి చలపతి తదితరులు పాల్గొన్నారు.